# గ్రాఫాలజీ

పిళ్లా రాజేంద్రప్రసాద్

గివ్ మి ద హేండ్ రైటింగ్ ఆఫ్ ఎ వుమన్,
అండ్ ఐ విల్ టెల్ యు హర్ కారెక్టర్
—షేక్స్‌పియర్

[నాకు ఒక స్త్రీ చేతి వ్రాత నివ్వండి—
నేను ఆమె వ్యక్తిత్వాన్ని చెప్తాను]

సత్యమూర్తి బ్యాంకునుండి బయటపడి, హోటల్లో భోజనం చేసి, రూమ్‌కి చేరేటప్పటికి రాత్రి ఎనిమిది గంటలయింది. గది తాళం తీసి లోపలికొచ్చి బూట్లు విప్పుతుండగా ఇల్లు గల వాళ్ళ చిన్న కొడుకు రెండు ఇన్‌లాండ్ లెటర్లు తీసుకొని వచ్చి గది ద్వారం దగ్గరే నిలబడ్డాడు—సత్యమూర్తినే చూస్తూ. వాడికి సత్యమూర్తన్నా, అతను చేసే పనులు చూడడమన్నా ఎంతోసరదా. సత్యమూర్తి ఎంతో తెలివితేటలు గలవాడని, మంచివాడని వాడు నమ్ముతాడు. బహుశా అది వాడింట్లో పెద్దవాళ్ళు మాట్లాడుకునే మాటల ప్రభావం అయుండవచ్చు.

"లోపలికి రా అనిల్" అని వాడ్ని పిలిచాడు సత్యమూర్తి, విప్పిన బూట్లని గోడవారగా పెడుతూ.

జేబులోంచి చాక్లెట్లని తీసి వాడికిచ్చి లెటర్లు తీసుకున్నాడు సత్యమూర్తి. అనిల్ చాక్లెట్లని తీసుకొని బయటకు పరుగెత్తాడు. రెండు లెటర్లలో ఒకటి అతనింటి దగ్గర్నుండి, మరొకటి అతని స్నేహితుడు రామం దగ్గర్నుండి వచ్చాయి.

గదిలో వున్న పరుపుని దులిపి, దుప్పటి సరిగా వేసుకొని లెటర్లు చదవడం మొదలు పెట్టాడు.

ఇంటి దగ్గర్నుండి వచ్చిన లెటరులో—అతను పంపించిన డబ్బులు అందాయని, అక్కడంతా క్షేమమని అతని తండ్రి వ్రాసాడు. వచ్చేనెలలో ఏమైనా శెలవు దొరికేటట్టయితే ముందుగా తెలియజేయమని, విజయవాడ సంబంధమే ఖాయం చేయాలనుందని, అందుకోసం పెళ్ళిచూపులకి ఏర్పాటు చేస్తానని వ్రాసాడాయన.

సత్యమూర్తి ప్రొద్దుటే కూజాలో పట్టుకున్న నీళ్ళు గ్లాసులోకి వంచుకొని త్రాగాడు. మళ్లీ పక్కమీద రామం దగ్గర్నుండి వచ్చిన లెటర్ చదవడం మొదలు పెట్టాడు—తనకి క్రిందటి సారి వ్రాసిన బ్యాంక్ టెస్ట్‌లో కూడా ఇంటర్వ్యూ రాలేదని, తన చెల్లెలు లక్ష్మి కాలేజిలో ఆడడం, తిరగడం ఇంకా మానలేదని బాధతో వ్రాసాడు రామం.

రామం సత్యమూర్తితో కలిసి కాలేజీలో డిగ్రీ వరకు చదివాడు. సత్యమూర్తికి ప్రాణ మిత్రుడని చెప్పుకోదగ్గవాడు రామం. రామానికో చెల్లెలుంది. పేరు లక్ష్మి.

రామానికి తల్లి చనిపోయింది. తండ్రి రైల్వేలో ఉద్యోగి. ఎప్పుడూ ఇంటిసంగతేం పట్టించుకోడు. డబ్బు సంపాదించి తెచ్చివ్వడం వరకే అతని డ్యూటీ అనుకున్నాడాయన. రామం, అతని చెల్లెలు తప్ప యింకెవరూ లేరు ఆ యింటిలో.

తల్లిలేని కారణంగా ఇంటి ఆలనా, పాలనా చూసే దిక్కు లేకుండా పోయింది. బుద్ధులు చెప్పే పెద్దలు లేక 'తను చేసే పనులన్నీ మంచివే' అనుకునే స్థితికి వచ్చింది లక్ష్మి.

రామం. సత్యమూర్తి డిగ్రీలో ఉన్నప్పుడు ఇంటర్‌లో చేరింది లక్ష్మి.

కాలేజి అనగానే అదో కొత్తలోకం. ఫాషన్లు చేయడానికే కాలేజీకి వెళ్ళేది అనుకునేట్లుగా తయారయిందామె రంగురంగుల ప్రపంచం. తన అస్తిత్వం, తన ఆత్మ ఎక్కడ. ఎలా వుందో చూసుకునే అవకాశం రాలేదామెకు

మగాడు తిరగక, ఆడది తిరిగి చెడిందంటారు. అదే జరిగింది రామం లక్ష్మిల విషయంలో.

రామం ఎప్పుడూ రోడ్లమీద తిరిగేవాడు కాదు. చదవడానికే కాలేజికి వెళ్ళేవాడు. కాలేజి అయిపోయిన వెంటనే ఇంటికి వెళ్ళిపోయేవాడు. తండ్రి అశ్రద్ధా, తల్లిలేని కొరత రామానికి—జీవితం అంటే ఏమిటో చిన్నప్పట్నుంచీ తెలుసుకోదగినంత తెలియనివ్వలేదు.

అందువలనే తనచెల్లెలు ఎట్లా తయారయిందో, కాలేజిలో ఎలా ప్రవర్తిస్తుందో తెలుసుకోలేకపోయాడు. ఆమె గురించి మాట్లాడుకునేవారు రామానికి స్నేహితులు కారు. అసలు రామం సత్యమూర్తితో తప్ప మరెవరితో అంతగా మాట్లాడేవాడు కాదు.

రామం, సత్యమూర్తులిద్దరూ డిగ్రీ ఫైనలియర్‌కి వచ్చినప్పుడు లక్ష్మి సీనియర్ ఇంటర్‌కి వచ్చింది. కొత్తగా టేబుల్ టెన్నిస్ ఆడడం మొదలు పెట్టింది. అదయినా కొత్తగా వచ్చిన 'కుర్ర లెక్చరర్' ప్రోద్భలంతో.

ఏది మంచో, ఏదిచెడో తెలియక...అసలు మంచి, చెడూ అని విడివిడిగా ఆలోచించాలనే ధ్యాసేలేక, తనేదో గొప్పపని చేస్తున్నట్టు, ఇటువంటి పనులు చేస్తేనే సంఘం అభ్యున్నత చెందుతుందన్నట్టు భావించేది.

ఒకబ్బాయి, ఒకమ్మాయి కలిసి ఆటలు ఆడుతుంటే సంఘం ముందంజ వేసినట్టే అనుకుంది. వీళ్ళిద్దరూ టేబుల్ టెన్నిస్ ఆడుతుంటే చూసే విద్యార్థులందరూ తమ పనికి హర్షిస్తున్నట్లే అనుకునేది. అంతేకానీ వారు తను ఆడుతున్నప్పుడు 'తళుక్'మని అప్పుడప్పుడు కనిపించే తన శరీరాన్ని చూస్తున్నారని, అలా చూడడానికే వాళ్ళు వస్తున్నారని గ్రహించలేదు.

ఇదంతా ఆలస్యంగా...చాలా ఆలస్యంగా రామం దృష్టికి వచ్చింది— అదయినా సత్యమూర్తి తెలియజేస్తేనే. అప్పట్నుంచి చెల్లెల్ని పరిశీలించసాగాడు రామం. టైముకి వస్తుందా లేదా అని చూసేవాడు. ఎన్నడూ లేని ఈ అజమాయిషీ క్రింద వుండడం లక్ష్మికి నచ్చలేదు. 'రామం తనంత పాపులర్ కాదు' అనే అసూయతోనే ఇట్లా అజమాయిషీ చెలాయిస్తున్నాడేమోనని అను

**ఇదంతా ఆలస్యంగా.... చాలా ఆలస్యంగా రామం దృష్టికి వచ్చింది—అదయినా సత్యమూర్తి తెలియజేస్తేనే. అప్పట్నుంచి చెల్లెల్ని పరిశీలించసాగాడు రామం. టైముకి వస్తుందా లేదా అని చూసేవాడు.**

మానించింది అప్పట్నుంచీ ముందు చేసిన పనే రహస్యంగా చేయడం మొదలు పెట్టింది. రామానికి తెలియకుండా—తన అభిమానులనుకునే అబ్బాయిలతో సినిమాలకి తిరగటంలోనే ఆమె సంతోషం చూసుకోసాగింది.

కాలేజిలో ఇంతమంది తనని అభిమానించడానికి కారణం ఏమయ్యుంటుందా అని ఆలోచించిందామె. తన అందమే దానికి కారణం అనుకుంది కానీ అది 'ఏ అడ్డంకూలేని ఆడదంటే—అందం లేకపోయినా మగవాళ్ళు వెంటపడడం' అని గ్రహించలేదు. అపాటి జ్ఞానమూ, ఆలోచన ఆమెలో పెంపొందలేదు.

తన దగ్గరున్నదీ—ఇతరులకి ఇష్టమైనది ఏమిటో తెలిసిన తరువాత తనో మెట్టు ఎక్కువ ఎక్కిందనుకుంది లక్ష్మి. కుర్రలెక్చరరూ, తన అభిమాన కుర్రకార్లలో ఒకరికి తెలియకుండా మరొకరితో సినిమాలకు, పికార్లకూ వెళ్ళ మొదలు పెట్టింది.

నష్టపోయింది వాళ్ళెవ్వరూ కాదు. లక్ష్మే

రామానికి ఫైనలియర్ పరీక్షలవడం ప చెల్లెల్ని అంతగా కనిపెట్టుకుని వుండలేకపోయా ఆ సంవత్సరం.

కళ్ళాలు కొద్దిగా సడలాయి. మనో గుర్ర అతి వేగంగా పరుగెత్తింది.

సత్యమూర్తికి ఇదంతా జ్ఞాపకానికి వచ్చి ఒక నిట్టూర్పు విడిచాడు.

మనిషికీ. మనిషికీ ఎన్ని తేడాలు...మనసుకీ, మనసుకీ ఎందుకీ కాంట్రడిక్షన్లూ!

ఇప్పుడు సత్యమూర్తికి పెళ్ళి సంబంధం వచ్చిందనగానే అమ్మాయి ఎటువంటిదా అనే సందేహం కలిగింది.

"ఎట్లా వుంటుందో...ఆమె మనసెటువంటిదో ఆమె కూడా లక్ష్మి వంటిదయితే... పెళ్ళిచూపులు అనే కొద్ది టైములో ముఖంచూసి, ఆమె మాట్లాడే కొద్ది మాటల వల్ల ఆమెటువంటిదో అంచనా వేయడం చాలా కష్టం. మరెలా ఆమె మనసెటువంటిదో కనుక్కోవడం? మనసులేని మనిషిని చేసుకుంటే ఇక నా గతి ఏమవుతుంది?' అని మథన పడ్డాడు సత్యమూర్తి.

ఇటువంటి విషయాల్లో రామ్మూర్తి సలహా తీసుకోవడం చాలా మంచిదనిపించింది సత్యమూర్తికి. రామ్మూర్తి, సత్యమూర్తి పనిచేసే బ్యాంకులోనే ఒక ఉద్యోగి. రెండేళ్ళ పరిచయం వలన సత్యమూర్తి గ్రహించినది రామ్మూర్తి అనుభవంలోనూ, మంచి సలహాలివ్వడంలోనూ అందె వేసిన చెయ్యని.



'రేపు వాడిదగ్గరే ఇది మొర పెట్టుకోవచ్చులే' అనుకొని నిద్రలోకి జారుకున్నాడు సత్యమూర్తి.

* * *

మర్నాడు లంచ్ బ్రేక్‌లో రామూర్తిని దగ్గర్లో వున్న హోటల్‌కి లాక్కుపోయి తన ప్రాబ్లమ్ చెప్పుకున్నాడు.

రామ్మూర్తి చిరునవ్వు నవ్వి అన్నాడు. "ప్రతి మగాడికీ అదే అనుమానంరా. తనెటువంటి వాడో గుర్తించడు కానీ, పెళ్ళి చేసుకోబోయే అమ్మాయి మనసు మంచిదా, కాదా అనే చూస్తాడు".

నవ్వాడు సత్యమూర్తి టీ త్రాగుతూ.

మొదట్నుంచీ ఇటువంటి ప్రాబ్లమ్‌ని 'ఎటాక్' చేసింది జాతకాల ద్వారా. పెళ్ళి కొడుకు, పెళ్ళి కూతుర్ల జాతకాలు కల్సాయా, లేదా అని చూసేవారు. ప్రస్తుతం జాతకాలు చూసేటప్పుడు వాళ్ళు మంచిగా కాపరం చేయలేరని జాతకం సూచిస్తే—పెళ్ళికూతురి పేరుని దానికి తగ్గట్టుగా మార్చేయడం మొదలు పెట్టారు. దీంట్లో కొద్దిగా పేచీ వుంది. ఆ అబ్బాయి, అమ్మాయి పుట్టిన ఘడియలు కరెక్టుగా తెలియనట్టయితే జాతకాలు తప్పుగా అంచనా వేయడం జరుగుతుంది... అయినా ఇన్ని చూసి చేసినా, ఎన్ని కాపురాలు సరకంగా తయారవలేదు! మనం చూస్తూనే వున్నాంగా... !"

తలూపేడు సత్యమూర్తి.

"కాబట్టి ఈ జాతకాల ప్రకారం నీ పెళ్ళి కూతురు మనసెటువంటిదో కనుక్కోవడం కష్టం" తేల్చిపారేశాడు.

"మరేదయినా ఉపాయం చెప్పరా...బాబూ!" అని సత్యమూర్తి వేడుకున్నాడు.

కొంచెంసేపు ఆలోచించి అన్నాడు రామ్మూర్తి

"నీకు 'గ్రాఫాలజీ' తెలుసా ?..."

తెలియదని చెప్పాడు సత్యమూర్తి.

"గ్రాఫాలజీ అంటే మనిషి యొక్క చేతి వ్రాతనిబట్టి అతని వ్యక్తిత్వాన్ని, మనస్థత్వాన్ని కనుక్కోవడం- ఇందుకోసం మనకి మనిషిని చూసే అవసరం లేదు- ముఖ్యంగా ఇందులో మనం ఓడిపోయే అవకాశం లేదు... అందుకని నువ్వెలాగయినా నీ పెళ్ళి కూతురి చేతివ్రాతని సంపాదించు- నీ ప్రాబ్లమ్ 'సాల్వ్' అయిపోతుంది"

ఇంతవరకూ ఆశ్చర్యంగా వింటున్న సత్యమూర్తి "నేన్నమ్మను !...మనిషి చేతివ్రాతనిబట్టి మనిషి మనసెలా కనుక్కోవడం ... ట్రాష్... ఏదీ నా చేతివ్రాతని చూసి నేనెలాటివాడ్నో చెప్పు చూద్దాం" అని ఛాలెంజ్ చేసాడు.

"నాయనా ! నాకంతగా గ్రాఫాలజీ రాదురా.. నీకంతగా కావాలంటే ఈ ఊర్లోనే నాకు తెలిసిన ఒక గ్రాఫాలజిస్టు వున్నాడు... ఆయన వలన నాకీవిషయం తెలిసింది" అని సత్యమూర్తికి చెప్తూ కాస్త దగ్గరగా వంగి అన్నాడు "అయన వివాహం కూడా ఈ గ్రాఫాలజీ మీదే ఆధారపడి జరిగింది- ఇప్పుడు చాలా సుఖంగా ఉంటున్నార్లే... !"

సత్యమూర్తికి కొద్దిగా నమ్మకం కలిగింది. ఏ దారీలేనప్పుడు, కనిపించే ఈ చిన్న ఆశను కూడా ఎందుకు వదులుకోవాలి అనుకొని "ఆయన దగ్గరకు ఎప్పుడు వెళ్దాం" అని ఆతృతగా అడిగాడు.

"కావాలంటే ఈరోజు సాయంత్రమే వెళ్దాం. నీకెందుకు నీ ప్రాబ్లమ్ తీరిపోవడమే కదా నీక్కావల్సింది- నా కొదిలేయ్ నీ సంగతి" అని ధైర్యం చెప్పాడు సత్యమూర్తికి

* * *

ఆ రోజు సాయంత్రమే సత్యమూర్తి, రామ్మూర్తి 'రాణీగంజ్'లో వుంటున్న గ్రాఫాలజిస్టు ఇంటికి వెళ్ళారు,

గ్రాఫాలజిస్టుకీ సత్యమూర్తి ప్రాబ్లమ్ అంతా విడమర్చి చెప్పాడు రామ్మూర్తి.

మీ ప్రాబ్లమ్‌ని తేలికగా సాల్వ్ చేయొచ్చు నండీ, కానీ ముందుగా మీకు నమ్మకం కలగాలి కదా ఈ గ్రాఫాలజీ మీద అందుకనే మీ హేండ్ రైటింగుని ఎనలైజ్ చేసి మీ రెటువంటి వారో చెప్తాను... సరేనా ?" గ్రాఫాలజిస్టు సత్యమూర్తిని అడిగాడు.

సత్యమూర్తి జేబులోంచి తను స్వంతంగా వ్రాసిన మేటరున్న రెండు పేజీలను తీసి గ్రాఫాలజిస్టు చేతికిచ్చాడు. రామ్మూర్తి ముందుగా చెప్పి వుండడంవలననే ఆ కాగితాలు ఇక్కడకు తీసుకొచ్చాడు సత్యమూర్తి.

ఇద్దరూ గ్రాఫాలజిస్టు దగ్గర శెలవు తీసుకొని వచ్చేశారు.

సత్యమూర్తికి, 'గ్రాఫాలజీ' మీద నమ్మకం కలిగించాలని తనకు తెలిసిన విషయాలు చెప్పటం మొదలెట్టాడు రామూర్తి.

"గ్రాఫాలజీ సహాయంతో ఎవరిదైనా మనస్తత్వం. అతని వ్యక్తిత్వం. అలవాట్లు కరెక్టుగా తెలుసుకోగలం"

"మనచేత చిన్నప్పుడు కాపీ ఎందుకు వ్రాయిస్తారో తెలుసా ?... మన మనసుని సరైన కండిషన్‌లో వుంచడానికిచ్చే ప్రాక్టీసది. ఇప్పుడు మనలో ఏవైనా చెడుగుణాలున్నా మంచి హేండ్ రైటింగ్ కోసం మనసుంచి ప్రాక్టీసు చేసినట్ల యితే అవి కొంతవరకు తగ్గుతాయట కూడా"

ఆశ్చర్యంగా వింటున్నారు సత్యమూర్తి.

తనకు తెలిసిన విషయాలన్నీ ఏకరువు పెట్టాడు రామ్మూర్తి.

"అపుడే యుక్తవయస్కులైన ఆడపిల్లల, మగపిల్లల చేతివ్రాత వంకర్లొంకర్లుగా వుంటుంది. యవ్వనం నుంచి పూర్తిగా ముసలితనంలోకి వచ్చిన వారి వ్రాతంతా వంకరే !"

"ప్రతివారి బుద్ధి, మనస్తత్వం- అతను పిసినారా, జబ్బులున్నవాడా, నమ్మకస్తుడా-కాడా ఇటువంటి ఎన్నో విషయాలు, మనకు ఆ వ్యక్తిని గురించి తెలియనివి వాళ్ళ హేండ్ రైటింగ్ ఆధారంతో గ్రాఫాలజిస్టులు చెప్పగలరు"

"హేండ్ రైటింగ్ ఎనాలిసిస్ చేయడానికో పద్ధతుంటుందట మనం వ్రాసిన పేజీలోని లైన్లు ఒకవైపు మొదలయి మరోవేపు క్రిందకుపోతున్నాయా. లేక పైకి పోతున్నాయా అన్నదాన్ని బట్టి, అక్షరాల సైజు, ఇంగ్లీషు స్క్రిప్టయితే 'కలిపి వ్రాత'లోని కంటిన్యూటీని బట్టి, లైను, లైనుకి, పదం-పదంకీ మధ్య మనం వదిలే ఖాళీని బట్టి



## వ్యాపారం

కుటుంబ నియంత్రణ గురించి ప్రచారం చేస్తున్నాడు కుటుంబరావు.

ఓ షాపులో కొచ్చాడు.

"మీకెందరు పిల్లలు ?" అడిగాడు షాపు యజమాని కుటుంబరావుని.


"పదిమంది" చెప్పాడు కుటుంబరావు.

"బలేవారే ! అంతమంది పిల్లల్ని పెట్టుకుని కుటుంబ నియంత్రణ ప్రచారం చేస్తున్నారా ?" అన్నాడు షాపతను.

"బావుంది. మీరు బట్టతలతో హెయిరాయిల్ వ్యాపారం చెయ్యడం లేదూ ?" అన్నాడు కుటుంబరావు

—కె. రమప్రభాకర్ (పలమనేరు)

**జవాబు** —అరుణ





## భార్య

కోర్టులో విచారణ జరుగుతోంది.

"ఈమె ఆయన భార్య అని నువు ఎలా అనుకున్నావు?" అడిగాడు లాయర్, రంగయ్యని.

"నాముందే ఆయన్ని అరగంట సేపు తిట్టిపోసింది. ఆయన ఏం ఎదురు చెప్ప లేదు. అందుకని..." అన్నాడురంగయ్య.

—ఎస్ డి. గిరి (అనంతపూర్)

మనం వదిలిన మార్జిన్లబట్టి, చివరికి మనం ఎంత ప్రెషర్ అప్లైచేసి రాసామో దాని ఆధారంగా కూడా మన స్వభావం కనుక్కుంటారట గ్రాఫాల జిస్టులు"

"మనం వ్రాసే ప్రతి అక్షరాన్ని పరీక్షచేసి ఈ ఎనాలిసిస్ తయారుచేస్తారు. మనం పంక్చు యేషన్ యిచ్చే తీరు, మనంవాడే కాపిటల్ లెటర్స్ సైజునిబట్టి కూడా ఈఎనాలిసిస్ తయారుచేస్తారు. దీని ఆధారంగా ఆ హేండ్ రైటింగు ఎవరిదో వారి మన స్తత్వం, అలవాట్లు... ఇలా దాదాపు మనకి ఆ మనిషెటువంటి వాడో, పూర్తి సమా చారం తెలుస్తుంది"

సత్యమూర్తికి కొద్దిగా నమ్మకం కుదిరింది గ్రాఫాలజీ మీద.

* * *

మరుసటిరోజు సత్యమూర్తి గ్రాఫాలజిస్టు దగ్గ రకి వెళ్ళాడు.

సత్యమూర్తికి, అతని హేండ్ రైటింగ్ చూసి తయారుచేసిన ఎనాలిసిస్ ఇచ్చాడు గ్రాఫాలజిస్టు. మొత్తం చాలా క్లియర్‌గా రాసుంది అందులో? అతను ఎటువంటివాడో వ్రాసి, ప్రక్కనే బ్రాకెట్‌లో దాని లక్షణాలు అతని హేండ్ రైటింగ్‌లో ఎక్కడ కనబడ్తాయో వ్రాసుంది.

మీ హేండ్ రైటింగు మొత్తం మీద చాలా గుండ్రంగా. నీటుగా వుంది. కనుక మీ మనసు కూడా మంచిదే.

మీకు సెల్ఫ్ కంట్రోలుంది (అక్షరాలు నిటారుగా వున్నాయి లైను మీద) మీరు కష్టించి శ్రద్ధతో పనిచేస్తారు కృషి మీద మీ కెక్కువ గురి మీరు 'మూడీ'గా వుండరు (పేజీలో మీరు వ్రాసిన లైన్లు తిన్నగా గీతలుకొట్టి రాసినట్టు న్నాయి). మీ మనసు చాలా సున్నితమైనది. చిన్నచిన్న విషయాలైనా కూడా మీరు వాటిని వదలరు. వాటికి కూడా ప్రాముఖ్యత ఇస్తారు. (మీ అక్షరాలు నీటుగా, చిన్నవిగా వుంటాయి-మరీ అంత చిన్నవిగా కాదు. మీరు ఎక్కడా పంక్చుయేషన్ మార్క్సుని వ్రాయకుండా వదల లేదు) మీకు లోకంలో అంతా తెలుసుకోదగినది గానే వుంటుంది ఈ భూమి మీద మీ ఎదురుగా జరిగే ప్రతిపనిలో మీకు చాలా ఇంట్రెస్టుంటుంది. ఇతరులకి సహాయపడదామని, ఇతరులతో ఆనందం. ప్రేమ పంచుకోవాలనే మన స్తత్వం మీది (మీ ఇంగ్లీషు స్క్రిప్టు 'కలిపి వ్రాత, కాదు. ప్రతి అక్షరం విడివిడిగా రాసుంది) మీరు చాలా సెల్ఫ్ డిసిప్లేన్డ్. బాలెన్స్‌డ్‌గా వుంటారు (మీ చేతివ్రాతలో లైను లైనుకి మధ్య సరయినంత సమానమైన గాప్స్ వున్నాయి) మీరు మంచి టేస్టున్న మనిషి ఒక ఆర్డర్ ప్రకారం నడుచు కుంటారు (మీరు వ్రాసిన పేజీల్లో ఇరువైపులా పేజికి తగ్గట్టుగా సమానమైన మార్జిన్స్ వున్నాయి) మీరు రీజనబుల్‌గా ప్రవర్తిస్తారు. కొత్త ప్రదేశ మయినా, కొత్తవారితోనైనా కలుపుగోలుగా మాట్లాడతారు (మీది కలిపివ్రాత' కాదు పేపరు మీద ప్రెషర్ ఎక్కువ అప్లయిచేయకుండా వ్రాస్తారు(. మీరు త్రాగుబోతుకాదు. (మీ చేతివ్రాతతోని లైన్లు పేజీలో క్రిందివైపుగా జారలేదు షేకింగ్ లేదసలు)

ఇదంతా చదివిన తరువాత సత్యమూర్తికి చాలా ఆశ్చర్యం వేసింది. తనేంటో, తన మన సెటువంటిదో, వున్నదున్నట్టుగా అంత కరెక్టుగా చెప్పగలగాలంటే గ్రాఫాలజీని తప్పకుండా నమ్మాలి.

ఇప్పటికి సత్యమూర్తికి గ్రాఫాలజీమీద పూర్తి నమ్మకం ఏర్పడింది. 'అసలు ప్రతీ పెళ్ళి ఈ గ్రాఫాలజీమీద ఆధారపడి చేస్తే చాలామంచిది' అనుకున్నాడు.

"మీరు మనిషిని చూడకపోయినా హేండ్ రైటింగ్‌ని చూస్తే ఆ మనిషి ఎటువంటి వాడో చెప్పగలరు కదండీ?" అనడిగాడుగ్రాఫాలజిస్టుని.

"తప్పకుండా...కానీ తెలుగు కంటె ఇంగ్లీషు స్క్రిప్టుని సంపాదించగలిగితే మనకి ఎక్కువ విషయాలు తెలుస్తాయి. ఎందుకంటే తెలుగులో 'కలిపివ్రాత' వుండదు. కాపిటల్ లెటర్స్‌వుండవు ఇంగ్లీషులో వత్తులు, పొల్లులు వుండవు కనుక."

ఆ రోజే ఇంటికొక లెటరు వ్రాసి పోస్ట్ చేసేసాడు-తనకు వచ్చేనెలలో దీపావళి సందర్భంగా మూడురోజులు-ఆదివారంతో కలిపి శెలవు దొరుకుతుందని, అప్పుడు పెళ్ళి చూపులకి ఏర్పాట్లు చేయమని వ్రాసాడా లెటరులో.

రామానికికూడా ఆ రోజే ఒక లెటర్ వ్రాసాడు. జాబ్ దొరకలేదని నిరుత్సాహ పడొద్దని. చెల్లి బాగుపడలేదని బాధపడొద్దని. ఇది వ్రాసేటప్పుడు

చందా

-రామకృష్ణ



లక్ష్మిని కొంతసేపు మనసులోనే తిట్టుకున్నాడు సత్యమూర్తి.

ఆ నెలంతా ఆలోచించాడు- ఆ అమ్మాయి హేండ్‌రైటింగ్ ఎలా సంపాదించాలా అని.

ఆ అమ్మాయినే అడిగితే ఎలా వుంటుందా అనుకున్నాడు. కానీ ఎందుకని అడిగితే ఏం చెప్పాలి ?... ఇదంతా ఆమెకు తెలియకుండా చేస్తేనే మంచిదనుకున్నాడు. ఆమెకుతెలియకుండా చేస్తే. ఒకవేళ ఇద్దరికీ పెళ్ళయినా ఆమెకు తెలియదు-ఆమెను, ఆమె మనసుని ఎటువంటి టెస్టుకి పెట్టింది !"

మరెలా ఆమె చేతివ్రాతని సంపాదించడం...

* * *

పెళ్ళిచూపులకి తల్లిదండ్రులతో కలిసి వెళ్ళాడు ఆ అమ్మాయి వాళ్ళింటికి. అమ్మాయి పేరువిజయలక్ష్మిట. ఫైనల్ డిగ్రీ చదువుతోందట.

పెళ్ళి చూపులకని వెళ్ళిన అబ్బాయి లెందుకు సిగ్గుపడతారో, అనీజీగా ఫీలవుతారో అనిపించింది సత్యమూర్తికి. మామూలుగా ఫ్రెండింటికెళ్తే ఫ్రీగా ఎలా వుంటుందో అలానే కూర్చున్నాడు. పెద్దలందరూ కలిసి తంటాలుపడ్తున్నారు దూరపు సంబంధాన్ని కెలికి తీసేందుకు.

గది అలంకరణని చూస్తున్నాడు సత్యమూర్తి. సడెన్‌గా అతని చూపు ప్రక్కనేవున్న తలుపు మీద పడింది. సగం మూసినతలుపు సందులోంచి రెండు జతల కళ్ళు కనబడ్తున్నాయి. అటువైపు ఎక్కువసేపు చూస్తే బావుండదని తల తిప్పేసుకున్నాడు. ఇప్పు డర్థమయింది పెళ్ళి చూపులకని వెళ్ళిన వాళ్ళందరూ ఎందుకు ఫ్రీగా వుండలేరో !

కొంత సేపటికి పెళ్ళి కూతుర్ని చూపించడానికి బయటకు తీసుకొచ్చారు సత్యమూర్తి గుండె ఆగలేక, తనభావాలను బయటకు విరజిమ్ముతుంది. ఎన్నడూ లేనంత వేగంగా అతని మనస్సు పనిచేస్తుంది.

కదలి వచ్చిన సెలయేరా...! మనసు పాడే మౌన రాగమా—భావమా...తనువా—కంజుడు చెక్కిన శిల్పమా...కళ్ళా—మధన మనోహరపు బాణముల జల్లా...అందమా—అందానికి నిర్వచనమా...

అందుతుందా...? అందుకేగా వచ్చింది... ఇంతటి చక్కదనాల చుక్కని గ్రాఫాలజీ పరీక్షకు నిలబెట్టడమా...!

ఏమో ఏ మనిషిలో ఎటువంటిమనసుంటుందో! ఇంతటి అందగత్తె మనస్సు ఎటువంటిదో...? ఇంతుల మనస్సు చంచలం, చపలత్వం కలిగి వుంటా యంటారు. ముఖం చూస్తే అలా అనిపించడం లేదు.

లక్ష్మి వంటిదైతే ! ఏమో ఎందుకుకాకూడదు! తప్పదు టెస్టు చేయక తప్పదు ఎలాగైనా ఈమె హేండ్ రైటింగ్ సంపాదించాలి...ఎలాగైనా.

ఇటువంటి రకరకాల భావాలు సత్యమూర్తిలో కలిగాయి.

పెళ్ళి చూపులయిపోయాయి. ఇంటికొచ్చేశారు.



## ప్రాబ్లమ్ ?

"ఏరా ! సుజాత, సుగుణలని ప్రేమించావు. ఎవర్ని చేసుకుంటావు ?" అడిగాడు ఆనంద్, అశోక్ ని.

"ఇంకా ఏమీ నిర్ణయించుకోలేదు, మా ఆవిడ పెద్ద ప్రాబ్లమ్ అయిపోయిందిరా ?" అన్నాడు అశోక్.

—ఎస్. సుధాకర్‌రావు (సికింద్రాబాద్)

ఆమె హేండ్ రైటింగ్ ఆమెకి తెలియకుండా ఎలా సంపాదించాలి ? ప్రశ్న...ప్రశ్న... ప్రశ్న...జవాబు...? దొంగతనం చేయడమే అందులోనూ తను చేయలేడు...ఎలా మరి ?

చేయించాలి...ఎవరితో...ఐడియా...!

"అమ్మి ! ఓ అమ్మి !"

"ఏటి బాబు ! నా పేరు అమ్మికాదు పోలమ్మి"

"సరే కానీ నువ్వు...విజయలక్ష్మి వాళ్ళింట్లోనే కదూ పనిచేస్తున్నది ?"

"అవును బాబూ ! మీరే కదూ మొన్న పెళ్ళి చూపులకని వచ్చింది ?"

"అవును నేనే ! ఇందా ఈ పదుంచి నేను చెప్పిన పని కాస్త చేసి పెడ్తావా ?"

"డబ్బుల్దేనికి బాబూ!...నేనేటి పన్చేయాలా?"

"ఏం లేదు నువ్వు...నువ్వు...విజయలక్ష్మి వుందిగా ! ఆమె కాలేజినుండి వస్తుందిగా... అప్పుడూ పుస్తకాలు ఎక్కడ పెడ్తుందో చూసి అందులోంచి ఒక పుస్తకం తీసుకొచ్చిస్తావా ?... అప్పుడు నీకు మళ్ళీ ఇంకో పదిస్తాను. కానీ ఇది చాలా రహస్యంగా చేయాలి పోలమ్మి...నువ్వు తప్ప నాకెవరూ ఈ సహాయంచేయలేరు పోలమ్మి! ప్లీజ్..."

"అట్లాగే తెస్తాన్ బాబూ ! బాధపడకు... అయినా నీకెందుకు పిల్ల పుస్తకం...?"

"అవసరం పోలమ్మి...అవసరం ! తప్పక తెస్తావ్ కదూ...ఈ రోజే తేవాలి"

పోలమ్మి సత్యమూర్తి చెప్పినట్టుగానే దొంగతనం చేసి నోట్స్ తెచ్చింది బయటకి. సత్యమూర్తి పోలమ్మిని కలుసుకొని ఇస్తానన్న పదీ ఇచ్చేసి నోట్స్ తీసుకొని ఈ విషయాన్ని రహస్యంగా

విచిత్రం —జయబాబు





## గగుర్పాటు

"మీ చిత్రంలో వళ్ళు గగుర్పొడిచే సంఘటనలేవైనా వున్నాయా?" అడిగాడు విలేకరి నిర్మాతని.

"లేకేం? క్లయిమాక్స్‌లో సెటింగ్‌కయిన ఖర్చు తల్చుకుంటే వళు గగుర్పొడవడమే కాదు. జ్వరం కూడా వస్తోంది" చెప్పాడు నిర్మాత.

-కన్నారి (తణుకు)

వుంచమని మరీ, మరీ చెప్పి ఇంటికి వచ్చేశాడు. అప్పటికి కాస్త రిలీఫ్‌గా ఫీలయ్యాడు. 'ఇక ఈ నోట్స్ తీసుకెళ్ళి గ్రాఫాలజిస్టు చేత ఎనలైజ్ చేయించి వచ్చేనెలలో పెళ్ళి...ఇక ఆ అందం నా స్వంతం...ఓహో విజయలక్ష్మి!' అనుకున్నాడు. ఇంటికి నోట్స్ తీసుకెళ్ళేముందు పేరు చూసి మరీ తీసుకెళ్ళాడు–అది ఆమె నోట్సేనని నిర్ధారణ చేసుకునేందుకు.

'పిల్ల బాగుందా' అని అడిగిన తల్లిదండ్రులకి నచ్చిందని సమాధానం చెప్పేసాడు. కానీ హైదాబాద్ వెళ్ళంగానే, ఇంకోసారి ఆలోచించుకుని లెటర్ వ్రాస్తాను, అప్పటివరకు వాళ్ళకి ఏ సంగతీ చెప్పకండి అని వారితో చెప్పి హైదాబాద్‌కి వెళ్ళిపోయాడు సత్యమూర్తి–పెట్లో విజయలక్ష్మి నోట్స్‌తో.

* * *

హైదాబాద్‌కి వెళ్ళంగానే సత్యమూర్తి చేసిన మొదటిపని గ్రాఫాలజిస్టు దగ్గరకి విజయలక్ష్మి నోట్స్‌ని తీసుకెళ్ళడం.

"మొత్తానికి సాధించారన్న మాట! రేపటికల్లా తయారుచేసి వుంచుతా ఎనాలిసిస్" గ్రాఫాలజిస్ట్ నవ్వి అన్నాడు.

మురుసటి రోజువరకు ఆతృతని అణచుకుంటూ ఆగాడు సత్యమూర్తి. మరుసటిరోజు సాయంత్రమే బ్యాంకు నుంచి సరాసరి గ్రాఫాలజిస్టు ఇంటికే వెళ్ళాడు. మనసులో ఉద్వేగం...రిజల్టు తెలుస్తుందిగా!

గ్రాఫాలజిస్టు సత్యమూర్తిని చూసి కూర్చోమని కుర్చీ చూపించాడు. నిన్నటంత ఉత్సాహంగా లేరాయన. ఒక ఫైలుతీసి అందులోంచి పేపరు తీసిచ్చాడు అది విజయలక్ష్మి నోట్స్‌లోని ఆమె హేండ్ రైటింగ్‌ని బట్టి తయారుచేసిన ఆమె సైకో ఎనాలిసిస్.

అలికినట్టు, గిలికినట్టుగా వున్న పిచ్చిగీతల రైటింగ్ ఈమె మనఃస్థితిని తెలుపుతుంది. ఈమెతో కాపురం కాదు, కొన్నిరోజులు స్నేహం మనఃస్ఫూర్తిగా చేయలేరెవరూ. అటువంటి స్వభావం ఈమెది.

తన బాగు చూసుకునే రకం. స్వార్థం చాలా వుందీమెలో (అక్షరాలు ఎడమచేతి వేపుగా వంగి వున్నాయి). ఫెకిల్ మైండెడ్‌నెస్ అంటే చపలత్వపు మనస్తత్వం నిండుగా వుందీమెలో. (నోట్స్ మొత్తంలో అక్షరాలు కొన్ని ఒక వైపుకు, మరో కొన్ని ఇంకో వైపుకి–ఇలా రకరకాలుగా వంగి వున్నాయి) మూడ్‌ని బట్టి మారిపోయే రకం. వివిధ రకాలైన భావాల గోలుందీమెలో (పేజీలో అన్నిలైన్లు లెవెల్‌గా గీతలు కొట్టినట్లుగా కాక అలలలాగ వంకర్లు, వంకర్లుగా వున్నాయి).

అందరకూ తన గొప్ప తెలియచేయాలనే మనస్తత్వం. అందర్లో గుర్తింపు పొందడానికి ఏ పనైనా చేస్తుందీమె. బహుశా 'ప్లేయర్' అయ్యుండవచ్చు ఈమె (అక్షరాలు చాలా పెద్ద పెద్దవిగా లైనుకి పూర్తిగానిండేటట్లుగా వ్రాసింది. ప్రతీ అక్షరాన్ని మూడు భాగాలుగాచేసి పైభాగాలన్ని కలిపిచూస్తే అవన్ని అంచెలంచెలుగా 'ఆర్చ్'లు వున్నట్టుండడం వలన కూడా అందరూ తనని గుర్తించాలి అనే భావం చాలా లోతుగా వున్నట్టు కనబడ్తుంది. ఈ లక్షణం సామాన్యంగా 'ప్లేయర్స్'లో ఎక్కువగా వుంటుంది).

ఈమె నమ్మకస్తురాలు కాదు. నీతిమాలిన పనులు చేయడానికి కూడా వెనుదీయదు. (పేజీలోని లైన్లు వంకర టింకరగా వున్నాయి. ఎ,ఓ, డి,జి,క్యూ,లు రాసేటప్పుడు క్రింద పూర్తిగా కలుపలేదు అక్షరాలని. అక్షరాలు ఎడమవేపుగా క్రిందకు వంగి వున్నాయి. అక్షరాన్ని రాసేటప్పుడు దాని గీతలు కుడివేపుగా వ్రాయడం సహజమైనా వాటిని ఎడమ వైపుగా వ్రాసింది. కాపిటల్ లెటర్స్‌ని మిగిలిన అక్షరాల కంటే చాలా పెద్దగా అనవసరమైన వంకర్లు తిప్పి వ్రాసింది. 'T'లో పైన వుండే బార్ కొన్నిచోట్ల మిస్సయ్యింది. మిగిలిన చోట్ల చాలా లైట్‌గా వున్నాయి.

మిగిలినది చదువలేదు సత్యమూర్తి.


చాలు......ఇది చాలు:.....ఆమెటువంటిదో ఊహించగలడు.

"సారీ...మిస్టర్ సత్యమూర్తి: చాలా జాగ్రత్తగా పరిశీలించాను. పోనీ ఒకటి రెండు లక్షణాలు కనిపిస్తే ఇంత ఇదిగా వుండేదికాదు. కానీ ఇన్ని లక్షణాలున్నాయంటే ఆమెని నమ్మడానికి వీలు లేదు".

సత్యమూర్తి మనసు మనసులో లేదు. మాటి మాటికీ విజయలక్ష్మి ముఖమే కనబడ్తుంది కళ్ళ ముందు. ఈ నిజాన్ని నమ్మలేక పోతున్నాడు... ఎన్నిసార్లో 'బ్లడీ గ్రాఫాలజీ' అని తిట్టాడు గ్రాఫా

**తెలుసా?**

-ఎవియమ్



అతని 'అసలు ఇది తెలియకపోతే బావుండేది' అనుకున్నాడు.

ఆమె, ఎందుకిలా తయారయిందో! ఎంత అందంగా, అమాయకంగా వుందా ముఖం. ఆమె హృదయం గ్రాఫాలజీ ప్రకారం ఎటువంటిదో తెల్సొస్తున్నాడు. గ్రాఫాలజీ తప్పవదు. అసలు ప్రతిపెళ్ళి గ్రాఫాలజీ ప్రకారం జరిగితేనే మంచి దనుకొలా తను.

మరీమె సంగతేమిటి...?

చక్కదనాల చుక్కనుకుంటే చెక్క హృదయమున్న మట్టిబొమ్మని తెలిసింది. సంగీతం కాదు శబ్దంలోనే ఆనందం పొందే, భావగీతాల భావుకతని చూడని, చూడలేని ఓ మట్టిబొమ్మా! అలా ఎందుకయ్యావమ్మా...?

జుట్టు పీక్కున్నాడు.

రామ్మూర్తి కూడా ఈ విషయం విని చాలా బాధపడ్డాడు. కానీ గ్రాఫాలజీనే నమ్ముకోమన్నాడు. 'అది ఎటువంటి సమయంలో కూడా సత్యాన్నే పట్టి ఇస్తుంది. అది చెప్పేదే సత్యం... ఎదురులేని, తిరుగులేని సత్యం' అన్చెప్పాడు.

"అందుకనేగా ఈ బాధంతా..." డిగులుగా అన్నాడు సత్యమూర్తి విజయలక్ష్మి అందాన్ని గుర్తు తెచ్చుకుంటూ.

"ఇది కాకపోతే మరో సంబంధం- ఈ అందం చేజారిపోయిందని బాధపడ్తాంకానీ, ఈ అందాన్ని చేసుకొని జీవితాంతం బాధపడలేం కదా!... ఒకవిధంగా మంచే జరిగింది..." స్నేహితునితో ఊరడింపుగా చెప్పాడు.

రూమ్‌కి వచ్చిన తరువాత కూడా సత్యమూర్తి ఆ నోట్స్‌నే చూస్తూ గడిపాడు. అంత అందమైన అమ్మాయి హేండ్ రైటింగ్ ఇలా గిలికినట్టుగా, చెత్తలా వుందంటే- నిజమే ఆమె మనసు, స్వభావం, వ్యక్తిత్వం మంచిదయి వుండదు.

ఆ నోట్స్‌ని పెట్టె అడుగున దాచాడు సత్యమూర్తి.

మర్నాడు ఇంటికి లెటర్ వ్రాసాడు- తనకి విజయలక్ష్మి నచ్చనట్టుగా, ఈ పెళ్ళి ఇష్టం లేదన్నట్టుగా. ఇది వ్రాసేటప్పుడు అనుకున్నాడు 'నాకా' అమ్మాయి నచ్చకకాదు, ఆమె హేండ్ రైటింగ్ నచ్చక' అని.

వారం రోజుల తరువాత ఇంటిదగ్గర్నుండి లెటర్ వచ్చింది సత్యమూర్తికి. వాళ్ళకి చాలా ఆశ్చర్యంగా వున్నట్టు! అమ్మాయి నచ్చకపోవడమేమిటి? అనే ప్రశ్నలు, వాళ్ళకి ఈ సంగతి తెలియచేసినట్టుగా వ్రాపారు, సత్యమూర్తి తల్లిదండ్రులకి ఈ సంబంధం చాలా బాగా నచ్చినట్టుంది- ఈ లెటర్ చాలా ముభావంగా వ్రాసారు కొడుకుకి.

* * *

"ఏంటే విజయలక్ష్మీ, అలా వున్నావ్?"

అప్పుడే అక్కడికి వచ్చిన లక్ష్మి అడిగింది దిగులుగా కాలేజి వెయిటింగ్ రూమ్‌లో కూర్చున్న విజయలక్ష్మిని.

"ఏముంటుంది లేవే! అబ్బాయికి నేను నచ్చలేదట, కట్నం లేకుండా చేసుకుంటానన్నాడని. మా బాబాయి వాళ్ళు ఆశపడ్డారు కానీ ఈ రోజు ప్రొద్దుటే వాళ్ళు ఇంటికొచ్చి చెప్పారీ చల్లటి వార్త!"

"పోనీలేవే! ఇది కాకపోతే మరొకటి... దిగులెందుకుపడ్తావ్? నన్ను చూడు... నా లా వుండవే... ఎంజాయ్ ది లైఫ్- అవునుగానీ నా నోట్స్ తెచ్చావా?" అనడిగింది లక్ష్మి.

"అసలు నీ దగ్గర్నుండి తీసుకెళ్ళిన తరువాత నేనా నోట్స్ అసలు వ్రాసుకోనే లేదే- పెళ్ళిచూపుల గొడవలోపడి... ఆ తరువాత నోట్స్ వ్రాసుకుందామని చూస్తే నా బుక్సన్నీ నేను పెట్టినదగ్గరే వున్నాయ్ కానీ నీ నోట్సు ఒక్కటే కనబడ్డం లేదే... ఇల్లంతా వెతికాను- అయినా దొరకలేదే!" నొచ్చుకుంటూ అంది విజయలక్ష్మి.

"పోన్లే...! దానికి బాధపడొద్దు... ఎవడ్నడిగినా ఇట్టే తెచ్చిస్తాడు వాడి నోట్స్- మనం అంటేనే ఈ కాలేజిలో అందరికీ అంత ఇది" అని అంటూ టేబుల్ టెన్నిస్ బాట్ పట్టుకొని అప్పుడే అక్కడికి వచ్చిన 'కుర్ర లెక్చరర్'తో వెళ్ళిపోయింది.

దిగులుగా కూర్చుంది విజయలక్ష్మి.

వీళ్ళిద్దరకూ తెలియదు లక్ష్మినోట్స్ హైద్రాబాద్‌లో, సత్యమూర్తి పెట్లో భద్రంగా వున్న సంగతి.

సత్యమూర్తికి కూడా తెలియదు తనుతెచ్చింది విజయలక్ష్మి నోట్స్‌కాదని, అదే పేరున్న- తను అమితంగా ద్వేషించే గుణాలున్న [illegible] నోట్సని, *



## అందం

కమల, నాథ్ పార్కులో కూర్చున్నారు.

"కట్టె, కొట్టె, తెచ్చె లా నా అందాన్ని వర్ణించు" అడిగింది కమల.

"గున్న, ఏనుగు, పిల్ల" చెప్పాడు నాథ్.

-జి. గోపాల్ (హైద్రాబాద్)

నై...

-రామకృష్ణ

